

కెరటం న్యూస్
( సామాన్యుడి ఆయుధం )
మంగళవారం 09, జనవరి 2024 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

# అభినవ భగీరథుడు తుమ్మల

## ఉమ్మడి జిల్లా వరప్రదాయిని సీతారామ ప్రాజెక్టుకు రూపకల్పన..

- నాడు తెలుగుదేశం హయాంలో ప్రతిపాదనలకే పరిమితం
- కేసీఆర్ పాలనలో కార్యరూపం దాల్చిన సీతారామ ప్రాజెక్ట్
- తుమ్మల ఓటమితో గత ఐదు ఏళ్లుగా నత్తనడకన సీతారామ పనులు
- రేవంత్ క్యాబినెట్‌లో మంత్రిగా ప్రాజెక్ట్‌పై మంత్రి తుమ్మల స్పెషల్ ఫోకస్
- సీతారామ ప్రాజెక్ట్ పూర్తయితే తన జీవిత సాఫల్యం అన్న తుమ్మల

కెరటం న్యూస్ ప్రత్యేక ప్రతినిధి

తలాపునే గోదావరి పారుతున్నా.. బీడు బారిన భూములు.. సాగు నీటి కోసం దశాబ్దాలుగా రైతన్నల ఎదురుచూపులు.. కళ్లెదుటే పంటలు ఎండిపోయి కరువు రక్కసి కోరల్లో రైతులు ఉరికొయ్యలకు వేలాడుతుంటే చలించి పోయి దశాబ్ధాల సాగునీటి కలను సాకారం చేయడానికి నాడు మంత్రిగా సీతారామ ప్రాజెక్ట్ కు రూపకల్పన చేసారు తుమ్మల నాగేశ్వర్ రావు.కానీ నాడు ఉమ్మడి రాష్ట్రంలో ప్రాజెక్ట్ ప్రతిపాదనలకే పరిమితం కాగా స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్ తో తుమ్మల సానిహిత్యం సీతారామ ప్రాజెక్ట్‌కు పునాది పడింది.తుమ్మల ఓటమితో గత ఐదు ఏళ్లుగా నత్తనడకన సాగిన సీతారామ ప్రాజెక్ట్ పనులు.కాంగ్రెస్ అధికారం లోకి రావడం రేవంత్ క్యాబినెట్ లో తుమ్మల మంత్రిగా ఉండటంతో మళ్లీ సీతారామ ప్రాజెక్ట్ పనులు పుంజుకున్నాయి. తన రాజకీయ జీవిత సాఫల్యం సీతారామ ప్రాజెక్ట్‌తో ఉమ్మడి ఖమ్మం జిల్లాను సస్యశ్యామలం చేయడమేనని మంత్రి తుమ్మల పట్టుదల గా తీసుకున్న సీతారామ ప్రాజెక్ట్ పై ప్రత్యేక కథనం.. మిగతా 2లో..



# గ్రీవెన్స్ ఫిర్యాదులపై సత్వరమే స్పందించండి



- జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్

ఖమ్మం కలెక్టరేట్, కెరటం న్యూస్

పరిష్కార స్వభావం కలిగిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని, ప్రజా సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన "గ్రీవెన్స్ డే"లో పలు సమస్యలకు సంబంధించి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించి తగు చర్యలకై సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా సత్తుపల్లి మండలం బేతుపల్లి గ్రామంకు చెందిన గుడిమెట్ల కన్యా మిగతా 2లో..



# పగడాల నాగరాజు అతని బినామీలపై కేసులు నమోదు చేయాలి

- అక్రమ రిజిస్ట్రేషన్ చేయించుకున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి
- ఇంటిపై సర్వహక్కులు కలిగిన మాకు ప్రభుత్వం న్యాయం చేయాలి
- విలేకరుల సమావేశంలో బాధితులు

2వ పేజీలో..

# అభినవ భగీరథుడు తుమ్మల

(మొదటిపేజీ తరువాయి..)

సీతారామ ప్రాజెక్ట్ ఉమ్మడి ఖమ్మం జిల్లాను సస్యశ్యామలం చేసే వరప్రదాయని.ప్రాజెక్ట్ కు ఎలా రూపకల్పన జరిగిందో చూస్తే తలాపునే గోదావరి పరవళ్ళు తొక్కుతూ వందల టీఎంసీల నీరు సముద్రం పాలవుతుంటే మరోపక్క లక్షల ఎకరాలు సాగునీరు లేక బీడు బారగా,వర్షాధారంగా సాగు చేసే రైతులకు సాగు నీరు లేక కళ్లెదుటే చేతికందిన పంటలు ఎండిపోతుంటే, ఆరుగాలం రెక్కల కష్టం చమటోడ్చి సాగు చేస్తే తీరా పంట చేతికందక చేసిన అప్పులు ఎలా తీర్చేదనే బెంగ తో రైతన్నలు ఉరి కోయ్యలకు వేలాడటం, పురుగు మందులు తాగి పొలంలోనే ప్రాణాలు తీసుకునే ఘటనలు ఎన్నో.నాడు తెలుగుదేశం పాలనలో జిల్లా నుంచి మంత్రిగా ఉన్న తుమ్మల నాగేశ్వర్ రావు సాగు నీటి కోసం రైతుల కష్టాలు చూసి స్వయాన రైతు బిడ్డ, రైతైన తుమ్మల పదవులు శాశ్వతం కాదు పది తరాలు గుర్తుండేలా సాగు నీటి కష్టాలు తీర్చి ఉమ్మడి ఖమ్మం జిల్లాను సస్య శ్యామలం చేయడానికి గోదావరి జలాలే శ్రీ రామరక్ష అని భావించి, నాడే సీతారామ ప్రాజెక్ట్ కు రూపకల్పన చేసారు.కానీ నిధులు సమస్య తో ఉమ్మడి రాష్ట్రంలో సాధ్యం కాలేదు.

**కేసీఆర్‌తో తుమ్మల సానిహిత్యం..: సీతారామ ప్రాజెక్ట్‌కు పునాది..**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం జరిగి 2104 ఎన్ని కల్లో తుమ్మల ఓటమి చెందారు.కానీ కేసీఆర్ ఉమ్మడి ఖమ్మం జిల్లా సమగ్ర అభివృద్ధి చెందాలంటే పాలన అనుభవం పరిపాలన దక్షత మెండుగా ఉండి,తనకు తుమ్మల ఎంతో ఆత్మీయుడవడంతో కేసీఆర్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. తుమ్మల ను ఏకంగా మంత్రి పదవి ఇచ్చారు. దాంతో తుమ్మల మంత్రిగా పదవులు కంటే ప్రజాప్రయోజనం కలిగే పనులు చేయాలనే సంకల్పంతో ఉమ్మడి ఖమ్మం జిల్లా లో సాగునీటి కష్టాలు తీరాలంటే , బీడు బారిన భూముల్లో పచ్చని పంటలు పండాలంటే సాగు నీటి ప్రాజెక్ట్ ఎంతో అవసరమని, గోదావరి జలాలను లిఫ్ట్ చేసే ప్రాజెక్ట్ కు తుమ్మల తనకున్న అనుభవంతో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పది నియోజకవర్గాల్లో గోదావరి జలాలను ఎలా కాల్వల్లో పారించాలో తుమ్మల ప్రతిపాదనలు చేసారు. సాగు నీటి ప్రాజెక్ట్‌లతో తెలంగాణ కోటి ఎకరాల మాగాణం చేయాలనే సంకల్పంతో ఉన్న కేసీఆర్ తుమ్మల ప్రతిపాదనలకు ఆమోదం తెల్పి ప్రాజెక్ట్ పేరు ను శ్రీ రాముడు కొలువైన ప్రాంతం భద్రాచలం కావడంతో సీతారామ ప్రాజెక్ట్ గా కేసీఆర్ నామకరణం చేసారు.

సీతారామ ప్రాజెక్ట్ కు 2016 ఫిబ్రవరి 16 న సీఎం కేసీఆర్ శంకుస్థాపన చేసారు.గోదావరి నదిపై ప్రస్తుతం ఉన్న కాటన్ నిర్మాణం చేసిన దుమ్ముగూడెం ఆనకట్ట కు దిగువన సీతమ్మ సాగర్ బ్యారేజ్ నిర్మాణం చేసి 70 టీఎంసీల సామర్థ్యంతో భద్రాద్రి కొత్తగూడెం ,ఖమ్మం ,మహబూబాబాద్ జిల్లాల్లో 7 లక్షల ఎకరాలకు సాగు నీరు అందేలా ప్రాజెక్ట్ రూపకల్పన చేసారు. సీతమ్మ సాగర్ బ్యారేజ్ 36 టీఎంసీ ల సామర్థ్యంతో నిర్మాణం జరుగుతుండగా గోదావరి జలాలను లిఫ్ట్ చేసి స్టోర్ చేసేందుకు రిజర్వాయర్లు నిర్మాణం చేసారు. ప్రాజెక్ట కు శంకుస్థాపన జరిగి ఏడు సంవత్సరాలు అవుతున్నా ప్రాజెక్ట్ ఇంకా పూర్తవలేదు. కారణాలు చూస్తే గతంలో మంత్రిగా తుమ్మల ఉన్న సమయంలో వారానికి ఓ సారి ప్రాజెక్ట్ పనులను మానిటర్ చేసేవారు.కానీ 2018 ఎన్నికల్లో తుమ్మల ఓటమితో సీతారామ ప్రాజెక్ట్ కు నిర్లక్ష్యం గ్రహణం పట్టింది.

**రేవంత్ క్యాబినెట్‌లో మంత్రిగా తుమ్మల.. సీతారామ ప్రాజెక్ట్‌పై స్పెషల్ ఫోకస్..**

గత ఐదు ఏళ్లుగా నత్తనడకన సాగిన సీతారామ ప్రాజెక్ట్ పనులపై కాంగ్రెస్ ప్రభుత్వం లో మంత్రిగా అవకాశం రావడం తో తుమ్మల మళ్లీ సీతారామ ప్రాజెక్ట్ పనులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టారు.గోదావరి జలాలతో ఉమ్మడి ఖమ్మం జిల్లా ను సస్య శ్యామలం చేయాలనే పట్టుదలతో మంత్రి తుమ్మల ఉన్నారు.యుద్ధ ప్రాతి పదికన ప్రాజెక్ట్ పనులు పూర్తి చేయడం కోసం అధికారుల తో రివ్యూ చేశారు.దమ్మపేట మండలం గండుగులపల్లి వద్ద పంప్ హౌస్ నిర్మాణ పనులను పరిశీలించి రివ్యూ మీటింగ్ లో నిధుల సమస్య తో పాటు భూ సేకరణ డిస్ట్రిబ్యూటరీ కెనాల్స్....లింక్ కెనాల్స్....రైల్వే రోడ్ క్రాసింగ్ అంశాల పై సమీక్ష చేసి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్ట్ ఏజెన్సీ లను ఆదేశించారు.

**పాలేరు లింక్ కెనాల్‌పై అధికారులకు తుమ్మల దిశా నిర్దేశం..**

నత్తనడక సాగుతున్న సీతారామ ప్రాజెక్ట్ పనులు త్వరితగతిన పూర్తవడంతో పాటు సత్తుపల్లి ప్రాంతానికి గోదావరి జలాలు పారేలా ,పాలేరు లింక్ కెనాల్ ను పూర్తి చేస్తే జిల్లా అంతటా సాగు నీటి కష్టాలు తీరి దశాబ్దాల సాగు నీటి కలను నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని తుమ్మల వివరించారు. ఏన్కూరు రెగ్యులేటర్ వరకు కాల్వలు పూర్తి చేస్తే నాగార్జున సాగర్ ఎడమ కాల్వ ద్వారా సత్తుపల్లి ప్రాంతానికి,బోనకల్ బ్రాంచ్ కెనాల్ ద్వారా వైరా మధిర నియోజకవర్గాలకు గోదావరి జలాలు పారేలా తుమ్మల సూచించారు. పాలేరు లింక్ కెనాల్ పూర్తి చేస్తే పాలేరు వరకు గోదావరి జలాలను తరలిస్తే పాలేరు రిజర్వాయర్ నుంచి వైరా రిజర్వాయర్ అక్కడ నుంచి సాగర్ ఎడమ కాల్వల ద్వారా గోదావరి జలాలు పొలాలకు అందుతాయి. సహజంగా గోదావరి కి జూన్ జులై నెలలో వరదలు వచ్చిన సందర్భంలో గోదావరి జలాలను లిఫ్ట్ చేసి పాలేరు వైరా రిజర్వాయర్ లను నింపొచ్చు. వానాకాలం పంటలకు ఏ ఇబ్బంది ఉండదు. నాగార్జున సాగర్ కు ఆగస్ట్ తరువాతే ప్రాజెక్ట్ నిండుతుంది.దాంతో వానాకాలం గోదావరి నీళ్లతో, రబీ పంటలను సాగర్ నీళ్లతో పండే అవకాశం ఉండటంతో గోదావరి బేసిన్, కృష్ణా బేసిన్ మధ్య రెండు నదులు రెండు బేసిన్ల మధ్య రెండు పంటలు పండేలా ఉమ్మడి ఖమ్మం జిల్లా సస్యశ్యామలంగా మారనుంది.సీతారామ ప్రాజెక్ట్ పూర్తి చేసి ఉమ్మడి ఖమ్మం జిల్లా సశ్య శ్యామలం చేస్తే సీఎం రేవంత్ రెడ్డి మంత్రి తుమ్మల అభినవ భగీరథుల్లా చరిత్రలో నిలిచిపోతారని ఉమ్మడి ఖమ్మం జిల్లా రైతాంగం ప్రసంశలు కురిపిస్తున్నారు.

# గ్రీవెన్స్ ఫిర్యాదులపై సత్వరమే స్పందించండి

(మొదటిపేజీ తరువాయి..)

కుమారికి సర్వేనెం.178/యులో 0.06 50 ఎకరాలు మిస్సింగ్ సర్వేనెం.కు సంబంధించి, చింతకాని మండలం పాతర్లపాడు గ్రామంకు చెందిన మార్కపూడి నాగేశ్వరరావు కు సర్వేనెం.237/అ/3,లో 0.37 గుంటలు, 237/6/4/2/2లో 0.0950 గుంటల సక్సేషన్‌కు సంబంధించి, కల్లూరు మండలం రఘునాథగూడెంకు చెందిన మారీదు సీతారామమ్మకు సర్వేనెం.46/అ/2/2లో 0.19 గుంటల సక్సేషన్ సమస్యలను జిల్లా కలెక్టర్ సత్వరమే పరిష్కారం చూపి ఉత్తర్వు ప్రతులను జారీచేశారు. కొణిజర్ల మండలం పల్లిపాడు గ్రామంకు చెందిన రైతులు తమ చేలకు కరెంటు కనెక్షన్ ఇప్పించగలరని, 30 డిడిలు తీసి చెల్లింపులకు సిద్ధం గా ఉన్నామని తమకు కరెంటు ఇప్పించగలరని సమర్పించిన దరఖాస్తును తగు చర్యకై విద్యుత్ శాఖ పర్యవేక్షక ఇంజనీరుకు సూచించారు. కల్లూరు మండలం నూతన కల్ శివారు హనుమతండాకు చెందిన బి.శ్రీదేవి తాను తన మరిది బానోతు జోశ్యగారి వద్ద 1 ఎకరము 10 కుంటల వరి పొలము, తన మరదలు ఇ.రలిజా వద్ద 12.1/2 కుంటలు కొనుగోలు చేయడం జరిగిందని, అట్టి భూమికి సంబంధించి తల్లాడ తహశీల్దారు కార్యాలయంలో సమ ర్పించడం జరిగినది. పట్టాదారు పాసుపు స్తకము జారీచేయబడలేదని, అట్టి భూమికి రైతుబంధు కూడా రావడం లేదని తనకు పట్టాదారు పుస్తకము, రైతు బంధు ఇప్పించగలరని సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమిత్తం తల్లాడ తహశీల్దారు ఆదేశించినారు. సత్తుపల్లి పట్టణంకు చెందిన చిత్త లూరి నరసింహారావు, కోటేశ్వరరావు, ప్రతా ప్‌రెడ్డి, ఒగ్గు భగవన్‌రెడ్డి, కె.సత్యనారాయణ, టి.చిట్టెమ్మలు సత్తుపల్లి మున్సిపాలిటీ పట్ట ణంలో మెయిన్‌రోడ్ ప్రక్కన ఉన్న వెంకటే శ్వర బార్ అండ్ రెస్టారెంట్ ప్రక్కన ఉన్న రోడ్‌కు మంజూరైన సిమెంటు రోడ్డును త్వరితగతిన పూర్తిచేయించగలరని సమర్పిం చిన దరఖాస్తును తగు చర్య నిమిత్త సత్తు పల్లి మున్సిపల్ కమీషనర్‌ను కలెక్టర్ ఆదే శించారు. కొణిజర్ల మండలం మల్లుపల్లి గ్రామంకు చెందిన రైతులు తాము ఆర్ఓఎ ఫ్ఆర్ పట్టాలు ఉన్న వ్యవసాయ భూములు నీటి సదుపాయం లేక పంటలన్నీ ఎండిపో వడం జరుగుతుందని, పంటల సంరక్షణకు బోరు బావులు వేసుకోవడానికి అనుమతిం చగలరని సమర్పించిన దరఖాస్తును ప్రభు త్వ నిబంధనల మేరకు తగు చర్య నిమి త్తం భద్రాచలం గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారికి సూచించారు. కూసుమంచికి చెందిన షేక్ గోరేమియా తాను హోటల్ వ్యాపారం చేసుకొని జీవిస్తున్నానని తన హోటల్ వద్దగల పెద్దమోరీ ద్వారా బస్టాండ్ నుండి వచ్చే మురుగునీటిని మోరీద్వారా వదలడం ద్వారా దుర్వాసనతో ఉండలేకపోవడం జరుగుతుందని అట్టి సమస్యను పరిశీలించి తనకు న్యాయం చేయగలరని సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమిత్తం కూసుమంచి ఎంపిడిఓను ఆదేశించారు. ఖమ్మం నగరం ధంసలాపురం కొత్త కాలనీకి చెందిన సోమనబోయిన రజిత తాను డిగ్రీ చదువుకొని కంప్యూటర్ పిజిడిప్లోమా చేసియున్నానని తాను ఒంటరి మహిళనని తనకు మీసేవా కేంద్రంకు



అనుమతి ఇప్పించగలరని, పెనుబల్లి మండ లం మండాలపాడు గ్రామంకు చెందిన జోనెబోయిన అన్నపూర్ణ మీ సేవా కేంద్రంకు అనుమతించగలరని సమర్పించిన దరఖాస్తు లను తగు చర్య నిమిత్తం ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్‌కు సూచించారు. గ్రీవెన్స్ డే"లో అసిస్టెంట్ శిక్షణ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్ డి.మధుసూదన్‌నాయక్, ఆర్‌డిఓ గణేష్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## పగడాల నాగరాజు అతని బినామీలపై
# కేసులు నమోదు చేయాలి

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

ఖమ్మం నగరంలోని గట్టయ్య సెంటర్, బోడేపూడి స్థూపం సమీపంలో 15-16-152 గల ఇంటి విషయంలో కోర్టు నుండి స్టేటస్కో ఆర్డర్ ఉన్నప్పటికీ అక్రమ రిజిస్ట్రేషన్ చేసుకుని దౌర్జన్యంగా ఇంట్లో ఉంటున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని గోలి భానుకుమార్ జిల్లా అధికారులను కోరారు. ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో భానుకుమార్ మాట్లాడుతూ.. 1990లో గట్టయ్య సెంటర్లో 15-16-152 గల ఇంటిని మా అన్నయ్య గోలి విశ్వనాథం, అతని భార్య గ్రేసమ్మ కొనుక్కొని జూన్ 2,1990 న రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. వారికి పిల్లలు లేనందున తమ్ముడునైన నా కూతురు చైతన్యకు చెందినట్లుగా ఆ ఇంటిని వారు ఏప్రిల్ 6, 2015న వీలునామా రాశారు. అక్టోబర్ 17, 2015 అన్నయ్య విశ్వనాథం చనిపోయారు. విశ్వనాథం చనిపోక ముందే మూడు సంవత్సరాల క్రితమే మా వదిన గ్రేసమ్మ వదిలేసి వెళ్లిపోయి చిలకలూరిపేటలో ఉంటుంది. అన్నయ్య చనిపోయిన తరువాత ఆస్తికోసం వచ్చిన గ్రేసమ్మతో గొడవ జరిగితే, కోర్టు మాకు అనుకూలంగా స్టే ఆర్డర్ ఇచ్చింది. గ్రేసమ్మ చిలకలూరిపేటకు చెందిన తన మేనల్లుడు రేపాకుల రత్నరాజుతో వచ్చి అక్రమ పద్ధతిలో శ్రీహరిబాబు పేరుమీద ఆ ఇంటిని డమ్మీ రిజిస్ట్రేషన్ చేయించుకుని, మరలా దానిని ఖమ్మంకు చెందిన పగడాల నాగరాజుకు రూ. 36,20,000లకు అమ్మినట్టు వ్రాసుకున్నారు. నాగరాజు ఆ ఇంటిని అక్రమ పద్ధతిలో రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడు. ఇంట్లో ఉంటున్న చైతన్యను బలవంతంగా గెంటేసి తన బినామీ ఎస్కే అబ్బాస్ ను ఆ ఇంట్లో కిరాయికి ఉంచుతున్నాడు. ఇట్టి విషయమై సిపి, కలెక్టర్, పోలీస్ స్టేషన్ లలో ఫిర్యాదు చేసిన సమస్య పరిష్కారం కాలేదు. పగడాల నాగరాజు అధికారులను తప్పుదోవ పట్టించి ఇంటిని ఆక్రమించుకునేందుకు అధికార పార్టీ అండదండ లతో కుటిల రాజకీయాలు చేస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నాడని ఆరోపించారు. గత ప్రభుత్వం ఓడిపోయి కాంగ్రెస్ ప్రభుత్వం రావడంతో అధికారుల దగ్గర నాగరాజు ఆటలు సాగవని తెలిసి ఈ నెల 4న ఖమ్మం టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసి మా ఇంటి వద్దకు వెళ్లితే దాడి చేసినట్లు మాపైనే కేసులు నమోదు చేయించారు. సదరు ఇంటిపై ఉన్న మా హక్కు పత్రాలను, కోర్టు ఆర్డర్లను పరిశీలించి మాకు న్యాయం చేయాలని కోరారు. అదే విధంగా అక్రమ రిజిస్ట్రేషన్ చేసుకొని కోర్టు ఆర్డర్ ను ధిక్కరించి ఇంటిని ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్న పగడాల నాగరాజు, అతని బినామీ అబ్బాస్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. కాంగ్రెస్ నేత ముస్తాఫా పై ఉన్న రౌడీషీట్ ను హైకోర్టు కొట్టి వేయడం జరిగిందని, అయినా కూడా కొందరు వ్యక్తులు ముస్తఫాను రౌడీ షీటర్ అంటూ విమర్శించే వారిపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. ఇకపై ఎవరైనా రౌడీ షీటర్ అంటూ వ్యాఖ్యానిస్తే తగిన మూల్యం చెల్లించుకోవలసి వస్తుందని అన్నారు. ఈ సమావేశంలో వాడపల్లి వెంకటేశ్వర్‌రావు, నక్క సుమన్, యోహాన్, సుభాని, స్టాలిన్ తదితరులు పాల్గొన్నారు.

## మధిర సేవా సమితి ఆధ్వర్యంలో

# ముగ్గుల పోటీలు

- 'సేవయే మా లక్ష్యం-సేవయే మా మార్గం'
- మధిర సేవా సమితి వారి ఆధ్వర్యంలో సంక్రాంతి సంబురాల వేడుకల సందర్భంగా ముగ్గుల పోటీలకు ఆహ్వానం



ప్రసాదరావు పల్లపోతు, కెరటం ప్రతినిధి

మధిర సేవా సమితి వారి ఆధ్వర్యంలో గత 23 సంవత్సరముల నుండి ముగ్గుల పోటీలు నిర్వహిస్తూ, ఈ సంవత్సరం సంక్రాంతి పండగ సందర్భంగా 24వ వసంతంలో ప్రవేశిస్తూ ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ పోటీల గురించి మధిర సేవా సమితి అధ్యక్షులు పల్లబోతుల ప్రసాదరావు వివరించారు. ప్రతి సంవత్సరం ఎంతో ఘనంగా ఈ పోటీలు నిర్వహిస్తున్నామని అదే విధంగా ఈ సంవత్సరం కూడా భారీ ఎత్తున పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ముందుగా ఎంట్రీ ఫారంలో ముగ్గులు వేసి కమిటీ వారికి ది 13 -1- 24 శనివారం సాయంత్రం ఐదు గంటల లోపు ఇవ్వలని, సెలెక్ట్ చేయబడిన వారు మాత్రమే పోటీలో ఉంటారని ఆయన తెలిపారు. సెలెక్ట్ అయిన మహిళలకు కమిటీ వారిచే రంగులు, శానిటైజర్లు, మాస్కులు, స్వీట్ బాక్సు కమిటీ ఇస్తుందని తెలిపారు. ముగ్గుల పోటీ కాలపరిమితి 1.30 గం" నిమిషములు ఉంటుందన్నారు. కమిటీ వారు నిర్ణయించిన స్థలంలోనే ముగ్గులు వేయాలన్నారు. ముగ్గులు వేయటకు మరొక మహిళను రంగులు దిద్దుడుకు మాత్రమే అనుమతి ఇస్తామన్నారు. పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రత్యేక బహుమతులు ఉంటాయన్నారు. ఎంట్రీ ఫారంలో అడ్రస్‌తో పాటు సెల్ నెంబర్ తప్పక వేయవలెనన్నారు. ఎంపిక చేసిన వారిని సెల్ నెంబర్, పేరు ద్వారా తెలుపుతామన్నారు. తుది నిర్ణయం కమిటీ వారిదే అని తెలిపారు. ప్రథమ బహుమతి 5,000/- రూ.లును పబ్బతి వెంకట రవికుమార్, బ్రదర్స్, పసూర గ్రూప్ చైర్మన్ హైదరాబాద్ వారు స్పాన్సర్ చేశారని, ద్వితీయ బహుమతి రూ. 4,000 రు"లు రిటైర్డ్ ఏ సి టి ఓ వేమూరి సునీల్ కుమార్ స్పాన్సర్ చేశారని, తృతీయ బహుమతి రూ. 3,500 రు"లు యరగొర్ల శ్రీనివాసరావు, సురేష్లు, స్పాన్సర్ చేశారని, చతుర్ధ బహుమతి ని 3,000 రు"లు శ్రీ కోనా ధని కుమార్ స్పాన్సర్ చేశారని, పంచమ బహుమతిని 2,500/- రు"లు శ్రీ కర్నాటి వెంకటేశ్వరరావు స్పాన్సర్ చేసినట్లు ఆయన తెలిపారు.పోటీలో పాల్గొను ప్రతి మహిళలకు ఒక్కొకరికి కన్సోలేషన్స్ బహుమతులు ఉంటాయన్నారు. అన్ని విభాగాల్లో దాతలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.



## కొల్లి శాంతమ్మ

# ఆదర్శప్రాయురాలు..

- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని

చింతకాని, కెరటం న్యూస్ ప్రతినిధి

కొల్లి శాంతమ్మ ఆదర్శప్రాయురాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పేర్కొన్నారు రాఘవపురం గ్రామానికి చెందిన సిపిఐ సీనియర్ నాయకులు కొల్లి గోవిందరావు మాతృమూర్తి కొల్లి శాంతమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. శాంతమ్మ దశదిన కర్మ సోమవారం రాఘవపురంలో జరిగింది ఈ కార్యక్రమానికి హాజరైన కూనంనేని నేటి తరానికి శాంతమ్మ ఆదర్శప్రాయురాలన్నారు శాంతమ్మ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు నివాళులర్పించిన వారిలో సిపిఐ జాతీయ కౌన్సిల్ సభ్యులు భాగం హేమంతరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి, ఏపూరి రవీంద్రబాబు, కొండపర్తి గోవిందరావు,పోటు కళావతి,తాటి వెంకటేశ్వర్లు,ఏపూరి లతాదేవి,మహిళా నాయకురాలు తాటి నిర్మల మండల కార్యదర్శి పావులూరు మల్లికార్జునరావు సహాయ కార్యదర్శి మహేష్, గోపాలరావు జిల్లా కౌన్సిల్ సభ్యులు రాసాల మోహనరావు, కూచిపూడి రవి,పగిడిపల్లి యేసు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ దుర్గాప్రసాద్ ఎంపీపీ పూర్ణయ్య కొదుమూరు సర్పంచ్ నక్కనబోయిన సుజాత,ఎంపిటిసి నారాపోగు హేమ నాయకులు దొబ్బల వెంగళరావు తదితరులు ఉన్నారు.



# ప్రజాపాలన హామీల అమలుకు కేబినెట్ సబ్ కమిటీ

హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్

ఇచ్చిన హామీల అమలు చేయడంపై ఫోకస్ పెట్టిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. హామీలను అమలు చేసేందుకు కేబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేసింది. డిప్యూటీ సీఎం భట్టి ఛైర్మన్‌గా సబ్‌కమిటీని ఏర్పాటు చేసింది ప్రభుత్వం. కమిటీలో సభ్యులుగా మంత్రులు పొన్నం, శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ ఉండనున్నారు. ప్రజాపాలనలో వచ్చిన అప్లికేషన్ల ఆధారంగా.. అర్హులైన వారికి పథకాల అమలుపై కేబినెట్ సబ్ కమిటీ చర్చించనుంది.

# ఆటో డ్రైవర్లకు అండగా ఉంటాం.. అధైర్య పడొద్దు

## మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్‌చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి




ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

ఆటో డ్రైవర్లకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని ఎవరూ అధైర్య పడవద్దని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ఆటో డ్రైవర్లకు హామీ ఇచ్చారు. ఖమ్మంలోని మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో ఐటీ హబ్ , ఎన్టీఆర్ సర్కిల్ ,బల్లేపల్లి అడ్డాలకు చెందిన సూమారు 200మంది ఆటో డ్రైవర్లు ఐ ఎన్ టీ యూ సీ ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ విప్లవ కుమార్ ఆధ్వర్యంలో తుంబూరు దయాకర్ రెడ్డి సమక్షంలో ఐ ఎన్ టీ యూ సీ యూనియన్ లో చేరడం జరిగింది. ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ... ఆటో డ్రైవర్ల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందన్నారు. పార్టీ మేనిఫెస్టోలో ప్రతి ఆటో డ్రైవర్ కు సంవత్సరానికి రూ. 12000/- లతో పాటు సంక్షేమ బోర్డు ఏర్పాటుకు హామీ ఇచ్చిందని అన్నారు. గతంలో మంత్రి పొంగులేటి ఆటో డ్రైవర్లకు హెల్త్ కార్డులు ,ఖాకీ చొక్కాలు ఇచ్చారని ఎల్లప్పుడూ శ్రీనివాస రెడ్డి సహాయసహకారాలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టీ యూ సీ ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు సైదులు, ఉపాధ్యక్షులు బొల్లిని నాగరాజు యాదవ్, కోశాధికారి తోట సైదులు, నగర అధ్యక్షులు జంగిపల్లి ప్రసాద్, ఉపాధ్యక్షులు పాషా, ప్రవీణ్, నాయకులు యం. నాయుడు, అడ్డా కమిటీ సభ్యులు వీరెందర్ రెడ్డి, బాలకృష్ణ, శంకర్, వీరబాబు, శంకర్, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.



# జీవో55 వెనక్కి తీసుకోవాలి: ఎస్ఎఫ్ఐ

హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్

కాంగ్రెస్ ప్రభుత్వం జీ.వో. నెం : 55 ద్వారా నూతన హైకోర్టు భవనాన్ని నిర్మించేందుకు రంగారెడ్డి జిల్లా ,రాజేంద్రనగర్ లో 100 ఎకరాలు కేటాయింపు చేశారు. ఉ భూమిని తీసుకుంటున్నట్లు కూడా కనీసం సమాచారం ప్రభుత్వం యూనివర్సిటీకి ఇవ్వలేదు. సమాచారం లేకుండా ప్రకటించారు, హైకోర్టు కేటాయిస్తున్నట్లు జీ.వో. ఇచ్చారు. ఈ 100 ఎకరాలు భూమిలో ఉద్యానవన యూనివర్సిటీ భూమి 57. 5 ఎకరాలు, వ్యవసాయ యూనివర్సిటీ భూమి 42.5 ఎకరాల భూమిని హైకోర్టు కేటాయించారు. ఈ భూమిని హైకోర్టు కేటాయించడం అంటే విద్యార్థుల చదువులకు నష్టం చేయడమే విద్యార్థుల పరిశోధనలు కోసం, అభివృద్ధి కోసం ఈ భూమిని ఉపయోగించాలి,కానీ అలాంటిది కనీసం యూనివర్సిటీ అధికారులను ,విద్యార్థులను స్పందించకుండా యూనివర్సిటీకి తెలియకుండా భూమి కేటాయించడం దుర్మార్గపు చర్య. దీనిపై యూనివర్సిటీ అధికారులు కోర్ట్ కు వెళ్ళాలని ఎస్ఎఫ్ఐ కోరుతుంది. గతంలో వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో కూడా భూమిని తీసుకోవాలని అనుకున్నప్పుడు అప్పటి వి.సి. రఘువీర్ రెడ్డి అడ్డుకున్నారు. కానీ ప్రస్తుతం రెగ్యులర్ వీ.సి. లేకపోవడం, ఐఎఎస్ అధికారి రఘునందన్ రావు ఇంచార్జ్ వి.సి.గా ఉండటం వల్ల కనీసం అభ్యంతరం తెలుపలేదు. తక్షణమే యూనివర్సిటీ భూములను యూనివర్సిటీకే ఇవ్వాలని, హైకోర్టు భవనానికి వేరే చోట నిర్మించాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తోంది. లేకపోతే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు.



# బొడ్డు కృష్ణయ్య దశ దిన కర్మలో పాల్గొన్న కాంగ్రెస్ నేతలు

వైరా, కెరటం న్యూస్ ప్రతినిధి

బేతలపాడు లో వారి స్వగ్రహం లోని బొడ్డు కృష్ణయ్య చిత్రపటానికి వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, డీసీసీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్ పూలు వేసి నివాళులు అర్పించారు. బొడ్డు కృష్ణయ్య మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటన్నారు. పార్టీకి ఆయన చేసిన సేవలు మరవలేము అన్నారు. కడ వరకు కాంగ్రెస్ పార్టీ లో కొనసాగి కృష్ణయ్య జీవితాన్ని కాంగ్రెస్ పార్టీ కి అంకితం చేశారు అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ వారి కుటుంబానికి అండగా ఉంటుంది అన్నారు. నివాళులు అర్పించిన వారిలో మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు గ్రామ నాయకులు పాల్గొన్నారు.





# గార్లలో అయ్యప్ప స్వాములు నగర సంకీర్తన

కెరటం న్యూస్, గార్ల ప్రతినిధి

గార్ల మండల కేంద్రంలో శ్రీ ధర్మ శాస్త్ర పీఠం సభ్యులు 39 మంది స్వాములు స్థానిక శ్రీ లక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో గత 40 రోజులుగా పీఠం ఏర్పరచుకొని ఎంతో భక్తి శ్రద్ధలతో అయ్యప్ప స్వామిని సేవిస్తున్నారు, ఈరోజు గార్ల పట్టణంలోని ప్రజలంతా సుఖ సంతోషాలతో భోగభాగ్యాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటు ఊరు క్షేమం కోరుతూ నగర సంకీర్తన, అనంతరం మహా పడిపూజ కార్యక్రమాలు నిర్వహించారు, పూజ అనంతరం పెద్ద ఎత్తున విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు, అనంతరం అల్పాహారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్మశాస్త్ర పీఠం గురు స్వాములు వెంపటి దుర్గారావు, తోడేటి విజయరాముడు, తానం కొండల్ రెడ్డి, వల్లపుదాసు వెంకటేశ్వర్లు, గ్రూప్ సభ్యులు తాళ్లూరి రవీందర్, వీరభత్తిని రాము, సూత్రపు జయశంకర్, పందుల నారాయణ, పోలంపల్లి బిక్షపతి, జమాల్పురి కిషోర్ కుమార్, సంగిశెట్టి రజనీకాంత్, మండా శ్రీను, గంగావత్ అరుణ్, పట్టణ ప్రముఖులు ఈ కార్యక్రమానికి అల్పారధాత పుల్ల ఖండం విద్యాసాగర్ రావు, పుల్లఖండం వేణు, పుల్లఖండం సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# మల్లు నందినికి అభినందనలు తెలిపిన ఆత్కూర్ కాంగ్రెస్



మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి

సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు దారా బాలరాజు ఆధ్వర్యంలో సోమవారం ఆత్కూరు గ్రామ కాంగ్రెస్ కమిటీ సభ్యులు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందినిని కలిసి నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. మల్లు భట్టి విక్రమార్కకి ఉప ముఖ్యమంత్రి పదవితో పాటు ఆర్థిక విద్యుత్ శాఖల మంత్రిగా లభించటం తో పాటు తాజాగా రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేసేందుకు ఏర్పాటు చేసిన సబ్ కమిటీకి మల్లు భట్టి విక్రమార్క ని చైర్మన్‌గా నియమించినందుకు వారు మల్లు నందినికి పుష్పగుచ్ఛమిచ్చి శాలువాతో సన్మానించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొల్లెపోగు సత్యానందం మీకు చైతన్య కంభంపాటి నాగయ్య కంచి పోగు లాజరు ఖమ్మం పాటి వీరయ్య బొల్లె పోగు కిషోర్ ఖమ్మం పార్టీ రవికుమార్ పల్లె మెల్ల శేఖర్ బొల్లెపోగు మాణిక్యరావు లింగయ్య సందీప్ గోల్లమందల వెంకటేశ్వర్లు మన్యం మోహన్ రావు కంభంపాటి ప్రకాష్ రావు మన్యం మోష పల్లెమల చందు ధనరాజ్ జీవన్ కుమార్ చింటూ కార్తీక్ తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసినారు.



# గార్ల ఎస్ఐని కలిసిన యాదవ సంఘం

**కెరటం న్యూస్, గార్ల ప్రతినిధి:** గార్ల పోలీస్ స్టేషన్లో నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై జినాత్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సూత్రపు రాజు యాదవ్, జిల్లా గౌరవ సలహాదారులు , మీగడ శ్రీనివాస యాదవ్, గార్ల మండల అధ్యక్షులు గోళ్ళగణేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శి నవీన్ యాదవ్ యాదవ సంఘం నాయకులు జడ శ్రీను యాదవ్, నవీన్ యాదవ్,దుర్గారావు,యాదవ్ శేషు కుమార్, యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# డిప్యూటీ సీఎం సతీమణికి అయోధ్య అక్షింతలు

మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి

మల్లు నందినికి అయోధ్య శ్రీరాముని అక్షింతలు అందజేయడం జరిగింది. శ్రీరామ తీర్థ ట్రస్ట్ అయోధ్య వారు పంపించిన గడపగడపకు అక్షింతలు కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందినికి అక్షింతలు కర్నాటి జ్యోతి, ఉష, పోతినేని రమ చేతుల మీదుగా అందివ్వడం జరిగింది.

# కిషన్ రెడ్డిని కలిసిన సీతంపేట ఎంపీటీసీ నాగమణి

**కెరటం న్యూస్, గార్ల ప్రతినిధి:** మహబూబాబాద్ జిల్లా బిజెపి అధ్యక్షులు వద్ది రామచంద్ర రావు ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు, కేంద్ర మంత్రివర్యులు కిషన్ రెడ్డిని, రాష్ట్ర బిజెపి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన ఇల్లందు నియోజకవర్గ నాయకురాలు గుండె బోయిన నాగమణి (సీతంపేట – ఎంపీటీసీ) ఈ సందర్భంగా రానున్న పార్లమెంటు ఎన్నికల్లో మహబూబాబాద్ పార్లమెంటు పరిధిలో స్థానిక సమస్యలను వివరించి, పార్టీ బలోపేతం కోసం తీసుకోవలసిన చర్యల గురించి వివరించటం జరిగింది.





## ప్రజాపాలన దరఖాస్తుల కంప్యూటరీకరణను పరిశీలించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి**

సోమవారం మధిర పట్టణంలో ఎంపీడీవో కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి ఆరు గ్యారెంటీ హామీ పత్రాల కంప్యూటరీకరణను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సురంశెట్టి కిషోర్ పరిశీలించారు. డేటా ఎంట్రీ చేస్తున్న పనితీరును ఎంపీడీవో సిలార్ సాహెబ్ ను అడిగి తెలుసుకున్నారు. గడువు లోపల దరఖాస్తులన్నీ డేటా ఎంట్రీ అయిపోతాయని ఎంపీడీవో సిలార్ సాహెబ్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు నిడమనూరి వంశీకృష్ణ, చిలువేరు బుచ్చి రామయ్య మొదలగు వారు పరిశీలించారు.

## పర్ణశాల సీతారాములను దర్శించుకున్న దేవాదాయ శాఖ కమిషనర్ అనిల్ కుమార్

**కెరటం న్యూస్ జనవరి 8 దుమ్ముగూడెం:**

తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ అనిల్ కుమార్ ప్రముఖ పుణ్యక్షేత్రమైన పర్ణశాల సీతారాములను సోమవారం దర్శించుకున్నారు ఈ సందర్భంగా ఆలయ అధికారులు పూజారులు ఆలయ మర్యాదలతో ఆయనకు స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్ణశాల ఎంతో చరిత్ర గలదని పర్ణశాల గురించి భక్తులకు తెలియపరిచేటట్లు కొత్తగూడెం బస్టాండ్ రైల్వే స్టేషన్ భద్రాచలం బస్టాండ్ భద్రాచలం నుండి పర్ణశాల వరకు ఆర్ అండ్ బి రోడ్ లో అక్కడక్కడ పెద్ద ఫ్లెక్సీలతో భక్తులకు మార్గం చూపించాలని పర్ణశాల ఎంట్రన్స్ నుంచి పర్ణశాల చరిత్ర అమ్మవారి నార చీరలు గుర్తులు వివరిస్తూ ఫ్లెక్సీలు పెట్టాలని పర్ణశాల దేవాలయం లోపల గుడి చుట్టూ పర్ణశాల చరిత్రతో కూడిన చిత్రమాలికలతో రాసిన బోర్డులు ఉండాలని అధికారులకు సూచించారు ఈ సందర్భంగా ఆయన వెంట ఆలయ సూపరిండెంట్ ఇంజనీర్ మల్లికార్జున్ రెడ్డి ఆలయ ఈవో రమాదేవి ఏఈఓ లు భవాని రామకృష్ణ శ్రవణ్ కుమార్ ఈ ఈ రవీందర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాంలోనే మీర్చిని విక్రయించేలా చర్యలు చేపట్టాలి

**ఖమ్మం, జనవరి 08:** మిర్చి రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, దళారిల బారీన పడకుండా మార్కెట్ కొనుగోలు కేంద్రాంలోనే మీర్చిని విక్రయించేలా మార్కెటింగ్ అధికారులు పటిష్ట చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ అన్నారు. సోమవారం నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో మార్కెటింగ్, ఉద్యానవన, పౌరసరఫరాల, వ్యవసాయ, సహకార శాఖల అధికారులతో మిర్చి కొనుగోళ్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మిర్చి నాణ్యతను బట్టి కనీస మద్దతు ధర చెల్లించేలా చూడాలన్నారు. నాణ్యతో 3 రకాలుగా గ్రేడింగ్ చేపట్టడం జరుగుతుందని అదే ప్రమాణికంగా రేటు వచ్చేలా అధికారులు పర్యవేక్షించాలన్నారు. ఈ సమావేశంలో మార్కెటింగ్ శాఖ అధికారి ఎం.ఏ. అలీమ్, జిల్లా వ్యవసాయ శాఖ ఏడి సరిత, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి శ్రీలత, మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టు పిడి రమణ, ఉద్యానవన శాఖ అధికారి అనసూయ, మార్కెటింగ్ శాఖ కార్యదర్శులు ఖమ్మం, మధిర, నేలకొండపల్లి, వైరా, మద్దులపల్లి బజార్, చంద్రశేఖర్, భాస్కర్, ప్రసాద్, ఆంజనేయులు పాల్గొన్నారు.

### ఆరు గ్యారెంటీ పథకాలతో పాటు నిరుద్యోగులకు

# జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలి

- సిపిఎం వైరా నియోజకవర్గ సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులు ఎర్ర శ్రీకాంత్




**ఖమ్మం, జనవరి 8:**

ఎన్నికలకు ముందు తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ యిచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలు అర్హులైన వారందరికీ రాజకీయ పక్షపాతం లేకుండా అమలు చేసి నిరుద్యోగులకు ఉద్యోగాల కోసం వెంటనే జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎర్ర శ్రీకాంత్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సిపిఎం వైరా నియోజకవర్గ కమిటీ సమావేశం జిల్లా కమిటీ సభ్యులు తాళ్లపల్లి కృష్ణ అధ్యక్షతన ఖమ్మం సుందరయ్య భవనంలో జరిగింది. సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిరుద్యోగులు తమ ఉద్యోగ భవిష్యత్తు కోసం ఎదురుచూస్తున్నారని జాబ్ క్యాలెండర్ విడుదల ద్వారా నిరుద్యోగులకు భరోసా కల్పించాలని కోరారు. హక్కు పత్రాలు పొందని పోడు రైతులందరికీ హక్కులు కల్పించడానికి ప్రభుత్వం చొరవ చూపాలని, వ్యవసాయ రంగ అభివృద్ధికి ప్రణాళిక బద్ధంగా కృషి చేయాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు భూక్యా వీరభద్రం, బొంతు రాంబాబు, జిల్లా కమిటీ సభ్యులు మెరుగు సత్యనారాయణ, కొండబోయిన నాగేశ్వరావు, సుంకర సుధాకర్, మండల కార్యదర్శి దోంతబోయిన నాగేశ్వరరావు, నాయకులు వజ్జా రామారావు, ఏర్పుల రాములు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన క్రీడోత్సవాలలో విజేతగా నిలిచిన విద్యార్థులను అభినందించిన ప్రధానోపాధ్యాయులు మడకం మోతిర్



**కెరటం న్యూస్ జనవరి 8 దుమ్ముగూడెం:**

భద్రాచలం ఐటీడీఏ ఆధ్వర్యంలో మోడల్ క్రీడా పాఠశాల కిన్నెరసానిలో ఈనెల 4, 5, 6 తేదీల్లో నిర్వహించబడిన నాలుగవ రాష్ట్రస్థాయి గిరిజన క్రీడోత్సవాల్లో వాలీబాల్, కబడ్డీ, ఖో ఖో క్రీడల్లో బహుమతులు సాధించిన కొత్తపల్లి ఆశ్రమ పాఠశాల విద్యార్థులను ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ మడకం మోతీరు అభినందించారు. ఈ క్రీడల్లో ప్రతిభ కనపరిచిన జూనియర్ వాలీబాల్ లో నూపా.అన్వేష్, సీనియర్ వాలీబాల్ లో పూసం వరుణ్ త్వరలో జరిగే ఆదిలాబాద్ లో జరిగే ఇంటర్ సొసైటీ లీగ్( . ఐ యస్ ఎల్ ) లో పాల్గొననున్నారు . వీరిని పాఠశాల సిబ్బంది అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ కారం .సర్వేష్ దొర , పిడి హరికృష్ణ, సీనియర్ ఉపాధ్యాయులు లక్ష్మణ్, శ్రీనివాస్, ఆంజనేయులు, బోడియా, ప్రసాద్ రావుతదితరులు పాల్గొన్నారు.

# దళారులపై చర్యలు తీసుకోవాలి

**కెరటం న్యూస్ జనవరి 8 దుమ్ముగూడెం:**

ఇతర ప్రాంతాల నుండి కొంతమంది దళారులు ఏజెన్సీ ప్రాంతంలో వచ్చి ఎక్కువ ధరలకే పంటను కొంటామంటూ కాటా వేసే సందర్భంలో 10 , 20 కేజీల ధాన్యాన్ని , పత్తిని తక్కువగా చూపిస్తూ ఆదివాసి రైతులను బడుగు బలహీన వర్గాల పేద రైతులను మోసం చేస్తున్న ఘటనలు మండల వ్యాప్తంగా జరుగుతున్నాయి అక్రమ వ్యాపారి దళారులపై అధికారులు దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని సివిల్ సప్లై అధికారి తాసిల్దార్ , వ్యవసాయ అధికారులకు ఆదివాసి సంక్షేమ పరిషత్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షుడు మల్లు దొర మాట్లాడుతూ ఆరుగాలం ఎండనక వాననక రైతులు కష్టపడి పండిస్తే ఆ పంట అక్రమ వ్యాపార దళారుల దోపిడి పాలవుతుందని మండిపడ్డారు మండల వ్యాప్తంగా ఫెర్టిలైజర్ షాపులు నడిపిస్తున్న వ్యాపారస్తులు కూడా ఆదివాసి రైతులను బీద రైతులను చిన్న సన్న కారు రైతులను వారి పంటలను కొనుగోలు చేసే సమయంలో రైతులను మోసం చేస్తున్నారని వాపోయారు ఏజెన్సీ ప్రాంతంలో రైతుల పంటలను కొనుగోలు చేసే అనుమతి వ్యాపార దళారులకు అధికారులు ఏ విధంగా ఇచ్చారని ప్రశ్నించారు అక్రమంగా రైతులకు విత్తనాలు అంటగట్టి ఎరువులు పెట్టుబడి రూపంలో పెట్టి వారి దగ్గర అధిక వడ్డీతో రైతుల పంటలు తక్కువ ధరలతో కొనుగోలు చేసి మోసం చేస్తున్నారని సందర్భంగా అధికారులకు తెలిపారు ఇప్పటికే రైతులు తుఫాను వల్ల పంటలు నష్టపోయిన పంటకు ప్రభుత్వం నుండి నష్టపరహారం లేక నాశనమై లబోదిబో అంటుంటే లారీల దోపిడీలు ఎక్కువయ్యాయని అక్రమము వ్యాపారాల పై చర్యలు తీసుకోవాలని డిమాండ్స్ చేశార ఈ కార్యక్రమంలో ఆదివాసి నాయకులు రైతులు కోరం బుఱ్ఱయ్య సోందె రమేష్ పూనెం భద్రయ్య కుంజా వెంకయ్య కోర్స సీతమ్మ దుర్గమ్మ ముత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.






## రేగుబల్లి గ్రామపంచాయితీ నూతన కార్యలయంకు భూమి పూజ

**కెరటం న్యూస్ జనవరి 8 దుమ్ముగూడెం :**

మండలం పరిధి లో డబ్ల్యూ ఎల్ .రేగుబల్లి గ్రామపంచాయితీ నూతన భవన నిర్మాణ పనులకు సోమవారం భూమిపూజ సంకు స్థాపన కార్యక్రమం నిర్వహించారు గ్రామంపంచాయితి కార్యాలయ భవన నిర్మాణ స్థల దాత కొడాలి లోకేష్ బాబూ చేతులమీదుగా కొబ్బరి కాయ కొట్టించి పనులు ప్రారంభించారు ఈకార్యక్రమంలో సర్పంచ్ పూజారి మోహనరావు. ఉపసర్పంచ్ జెట్టి రామకృష్ణ. పంచాయితీ సెక్రటరీ రోహిణి. పి ఎ సి ఎస్ డైరెక్టర్ కాలవ పూర్ణయా.పంచాయితీ కోఅప్షన్ సభ్యులు దామెర్ల శ్రీనివాసరావు పాల్గొన్నారు.